# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

- 50 ఏండ్లు పాలించినా కాంగ్రెస్ చేసింది శూన్యం
- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- ఆయా నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం


కొత్తూరు : ఎస్‌బీపల్లిలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు, నవంబర్ 16: గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కు మాత్రమే ఉందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల, కొడిచెర్ల, కొడిచెర్లతండా, ఎస్‌బీపల్లి, సిద్దాపూర్ వైఎం తండాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట పెంజర్లలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చెక్కల సత్తయ్య, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కొడిచెర్లలో గ్రామ అధ్యక్షుడు జంగయ్యయాదవ్, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కొడిచెర్ల వైఎం తండాలో అరుణా రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్‌బీ పల్లిలో జడ్పీటీసీ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో, సిద్దాపూర్‌లో సర్పంచ్ వడ్డె తులసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో, వైఎం తండాలో సర్పంచ్ జంపుల సంతోష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల కోసం సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 50 ఏండ్లలో చేయని అభివృద్ధిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదన్నర ఏండ్లలో చేసి చూపెట్టిందన్నారు. ప్రజలు మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు.

### వీర్లపల్లికి సొంత గ్రామంలోనే గెలువలేరు

కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ తన సొంతగ్రామం వీర్లపల్లిలోనే మెజార్టీ ఓట్లు తెచ్చుకోలేదని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేస్తున్న అభివృద్ధిని చూసే తాము బీఆర్‌ఎస్‌లో చేరామన్నారు. ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు.

### మెజార్టీ కోసమే ప్రచారం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని కొత్తూరు జడ్పీటీసీ శ్రీలత అన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హ్యాట్రిక్ కొడ్తారని స్పష్టం చేశారు. అత్యధిక మెజార్టీ వచ్చే దిశగా ప్రచారం కొనసాగుతున్నదన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో రోడ్ల నుంచి మొదలు పెట్టి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. కార్యక్రమలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్, నాయకులు ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, మేకగూడ పీఏసీఎస్ చైర్మన్ మంజులా రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, పంపుల నర్సింహగౌడ్, దేశాల భీమయ్య, దేశాల జైపాల్, కడాల శ్రీశైలం, కుమ్మరిగూడెం పాండు, మహేశ్ పాల్గొన్నారు.


కొత్తూరు : కొడిచెర్లలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

### అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

షాద్‌నగర్‌టౌన్ : తెలంగాణ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా అని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మహిళా కౌన్సిలర్లు కొందూటి మహేశ్వరి, విశాల, మాధురితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణం, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నందకిశోర్, సుజీవన్, రాఘవేందర్‌రెడ్డి, రాజు, మీనా, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మహిళ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్


బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యుడు మోహన్, యువకులతో కేశంపేట ఎంపీపీ వై. రవీందర్‌యాదవ్

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 16: ఫరూఖ్‌నగర్ మండలం పుల్చర్లకుంట తండా గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు మోహన్, 50 మంది యువకులు కేశంపేట ఎంపీపీ వై. రవీందర్‌యాదవ్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిల్లో ప్రజలు లేరని, కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేకనే నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయాన్ని సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఉప సర్పంచ్ నరేశ్, వార్డు సభ్యుడు గణేశ్, గ్రామ అధ్యక్షుడు నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే యువతకు భవిష్యత్

కేశంపేట : బీఆర్ఎస్‌తోనే యువతకు భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని నిర్దవెల్లి పరిధిలోని శ్యాంరావుతండాకు చెందిన 16 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు ఎంపీపీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, ఫైజాన్‌ఖాన్, యువకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నందిగామ : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. నందిగామ పీఏసీఎస్ వైస్ చైర్మన్ రజినీకాంత్, శ్రీకాంత్, సురేశ్, వైఎస్ఆర్‌టీపీ జిల్లా యూత్ కార్యదర్శి వంశీరెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ రవీందర్‌యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రోడ్‌షోకు తరలిన నాయకులు


రోడ్ షోకు బయలు దేరుతున్న నాయకులు


షాబాద్ నుంచి కేటీఆర్ రోడ్‌షోకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాబాద్, నవంబర్ 16: చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్‌లో జరిగిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు షాబాద్ మండలం నుంచి 500 వాహనాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఓట్ల కోసం మాయమాటలు చెబితే ప్రతిపక్షాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు నర్సింగ్‌రావు, చల్లా శ్రీరాంరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నక్క శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, శేరిగూడెం వెంకటయ్య, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మద్దూరు మల్లేశ్, పీసరి సతీశ్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, కుమ్మరి దర్శన్, నర్సింహులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శంకర్‌పల్లి :** మొయినాబాద్ మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో కు శంకర్‌పల్లి మండలం, మున్సిపాలిటీ నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, వాసుదేవ్ కన్నా, ఇంద్రసేనారెడ్డి, గోపాల్, రాఘవేందర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేడు ఎన్నికల ప్రచారం

షాబాద్, నవంబర్ 16: మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 7గంటలకు అంతారం, 9గంటలకు కేశారం, 11గంటలకు కక్కులూర్, మధ్యాహ్నం 12గంటలకు సర్దార్‌నగర్, 1గంటలకు కుర్వగూడ, 3గంటలకు బోడంపహాడ్, సాయంత్రం 4గంటలకు మన్‌మర్రి, 5 గంటలకు అప్పారెడ్డిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి, ఎమ్మెల్యే యాదయ్య, జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి తదితరులు హాజరువుతున్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

It is here by inform to all general public that my client Madasu Varalakshmi @ Padma, W/o. M. Manohar Goud, Aged 44 years, Occ: Housewife, R/o. H.No. 3.7/2, Patancheru (Vi) (Md), Nandigam Medak (Dt.), T.S. She filed Suit for partition separate possession, Declaring the Documents as Null & VOID AND FOR PERPETUAL INJUCTION and not binding as the plaintiff in respect of agrient lane lord in A.Sy.No. 204/A, AC1-20 gts., Document No. 2131/2000, Dated 10/9/2000 and Sy.No. 579/Ab extent Ac. 1.00 gts., Document No. 1231/1986, Dt. 22-07-1986, Sy.No. 204/A, Ac. 0-04 gts., Document No. 4369/1998 & Sy.No. 579/E/2, Ac. 0-20 gts., Document No. 4396/2014, Dt. 27-10-2014 and 579/E/2, Ac. 0.20 gts., Document No. 4397/2014, Dt. 27-10-2014 and Sy.No. 579/Eal, Ac. 1-18 gts., Peddamangalaram (Vi) & GP, Moinabad (M), R.R. (DIST), Bounded by: North: Land of Vendee, South: Land of Vendor, East: Land at P.Ramachandra Reddy, West: Land of Neighbour. B.Sy.No. 579/AB. AC. 1-00 gts., Document No. 1231/1986, Date: 22/07/1986, Peddamangalaram (V) & GP, Moinabad (M), R.R. (DIST), Bounded by North: Land of Vender, South: Land of Vender, East: Land of P.Ramachandra Reddy, West: Land of Neighbour C, D, E, F, through vide IA No. of 2022 in OS.No. 411/2022 on the file at Hon'ble Senior Civil Judge, R.R. DIST at Chevella in Respect of schedule mentioned here under against the CI Narayana Goud & 7 others. The above IA OF 2022 IN OS.No. 411/2022 the same IA pending before the Hon'ble Court.

It came to the knowledge of our clients that the above said persons are trying to alienate the property mentioned supra, without any right are interest over the said properties, pending suit as search, the general public are here by cautioned not to enter in any transaction respect of this said land and they will be doing at there peril. Inspite of that anybody purchasing the above property with there own risk and as to face costs and consequences.

Sd/- **KUMAR KASUBAGULA**
MA, B.Ed., L.L.B. LL.M., Advocate
Yenkepally (Vill.), Pudur (Mdl.),
Vikarabad (Dist.), **Cell: 9676306317.**